# కర్మిష్ఠి

5.6

"ఇదుగో బాబా; నువ్వు చెయ్యి చెప్పు, అతు చెప్పు - ఇంకా పదేళ్ళవరకూ రైతుకు ఢోకా లేదు" అన్నాడు - కూచున్న రాతిని గుద్దుతూ ఆయన.

"అయితే, బస్తా పాతిక, ఇరవై రూపాయలూ అమ్మకంలో నే వుంటుందంటావా ఏమిటి?" అని సాగదీశాడు బాబ.

"అయితేదో పిచ్చినమ్మకంతో అంటున్నాడుగాని - లేపు పంటలొచ్చినకొణ్ణుంచీ యీధర ఒక్కనాటికీ నిలవదు. కావలిస్తే మువ్పాలాస్టాంపుమీద రాశిస్తాను" అన్నాడు కారలుబాపుతూ యింకో కాయన.

మొదటాయన - "వడ్లధర యిట్లాగే వుంటుందని నే ననడంలేదు. కానీ; - బస్తా 15, 16 రూపాయిలమ్మినా రైతుకి సొంత సేద్యం చేసుకునే రైతుకి - నష్టం వుండదంటున్నా, ధరలంతకి తగ్గకుండా వుంటయ్యని పదేళ్ళు గేరంటీగా పందెం కాస్తా. అనుమానం గలవాళ్ళు మీ పంటంతా ఆ రేటు కిపుడే నాకు రాశియ్యండి" అని ప్రక్కజేబులోంచి రిజిస్ట్రేషన్ స్టాంపులు తియ్య బోతీశాడు.

రెండునిముషాలసేపు ఎవ్వరూ మాట్లాడలేదు. ఒకరిమొహాలొకరు చూసుకున్నారు. నాకుమాత్రం యీ పల్లెటూరి రైతుకి పది సంవత్సరాలనాటికి రాబోయే ధరల విషయంలోకూడా యింత ధృఢనమ్మకం ఎందుకు కలిగిందా అనే అనుమానం తొలిచింది. పడమటి చెట్టుకింద చేరినపుడు ఉబుసుపోకకోసమే ఏం కాలక్షేపానికి కూడా అనుకున్నాను. ఇంతలో ఆయన——

"అరికి చెట్టుకింద కూచుని గొణుక్కోవటమే గాని, లోకం యెట్లా నడుస్తుందో గూర్చి ఆలోచించారా మీరూ?! పత్రిక రాగానే మిల్లుల సంగతి, ఉపన్యాసాల సంగతి, ప్రభుత్వాల సంగతి నోరుబెట్టు నాగుతారే గాని——మనకి పనికొచ్చే సంగతులు తెలుసుకోటానికి కూడా లేవా అంటా!" అని ఎగతాళిగా నవ్వాడు.

నా అనుమానా లిక ఆపుకోలేక అడిగేశాను "రాబోయే పది సంవత్సరాల ధరలకూ మీరింత న్యాయరంతైనే యిచ్చారుగదా—దానికి ఆధార మేమిటండీ?"

"ధరలు తగ్గుతయ్యనడానికేం సబబుందో మీరు చెప్పండి చూద్దాం."

"ధాన్యం యింత ధర అమ్మడం మన తాత ముత్తాతల కాలంనించీ ఎరగం. పంటలుకూడా ప్రతీ సంవత్సరం వృద్ధి అవుతున్నయ్. కాబట్టి ధరలు తగ్గడానికి అవకాశాలు లేకపోలేదు" అన్నాను.

ఆయన "అవ్వన్నీ అనుమానాలు గాని — పంట లెంత ఎక్కువవుతున్నా——మన దేశంలో జనాని కందరికీ చాలినంత లేదనే గవర్నమెంటు చెబుతోంది గదా. ఇక, యితర దేశాలనుంచి ధాన్యం తెప్పించడం కూడా తగ్గిస్తున్నారే గాని. పెంచడంలేదు. దిగుమతులవల్ల గవర్నమెంటు కెంతో నష్టముగూడా నంటున్నారు. ఎన్ని కొత్తరకాలు పండించినా

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

పోలవరపు

శ్రీ హ రి రా వు

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

10, 12 ఏళ్లదాకా మనకి చాలినంత మనం పండించలేం, కనక ధరలు మరీ తగిపోడానికి ఏమాత్రం కారణంలేదు. ఇంకా పెద్ద పెద్ద ఫాక్టరీలూ అవీ పెట్టాలని చూస్తున్నారు గనక వ్యవసాయదారు లెక్కువయ్యే ది కూడా వుండదు. కనక కష్టపడి పండించే రైతుకు తగినంత గిట్టుబాటు తప్పకుండా వుంటుంది కాదంటారా?" అన్నాడు. నాకాయన వాదనలో నమ్మకం కుదిరింది.

"అంతేనంటావా, నారయ బావా" అన్నాడింకొక అనుమానించి నాయన.

నారయ్యగారు "మున్ముందుకి అనుమానం లేదు బావా. నీ కెందుకు, సగం కవులు కివ్వక, పొలమంతా నువ్వే సాగుచేయ్——ఏటా మరో ఎకరం కొనుక్కోంటావో లేదో చూద్దాం" అన్నాడు.

"ఒంటరిగాణ్ణి అంతా సొంతంగా చెయ్య లేనేమోననే…"

"గోళ్ళు గిల్లుకుంటూ కూచ్చునేవాటం తప్పు, వళ్లొంచవురా నువ్వూ… అయినా నేనుమాత్రం ఒంటరివాణ్ణి కాదూ, ఎన్ని పనులు చూచుకోడంలేదు. నీ కెందుకు, నువ్వు వ్యవసాయం మొత్తం సాగించు——కావలిస్తే, నే నా చేసుకుంటే ముందు నీ

చేను నను లర్యాటట్టు చేస్తాను. ఊ… కానియ్."

"నువ్వంతటూ టిస్తే——"అన్నాడు-రెండో ఆయన అంతకంటే భాగ్యం లేదన్నట్లు.

నారయ్యగారు అటునుంచి వచ్చే కారు నాపుతూ - "నవ్వుతా అన్నానను కుంటున్నావా - నిజంగానే…" అని కారెక్కి వెళ్ళిపోయాడు.

"అయితే నాగళ్ళు చేయించాలి" అని లేచాడు రెండో రైతు.


నాకు నిజంగా నవ్వొచ్చింది. నవ్వుత లోపమైనా ఆపుకోలేకపోయాను. ఈ రెండో రైతురంగయ్యగారు-నవుతా "ఎందుకయ్యా?" అని అడిగాడు.

"నారయ్యగారేదో మాటవరసకి అట్లా అని, తన పనిమీద వెళితాంటే - మీరు నిజంగానే ఆయన సాయం చేస్తారని నమ్మి నాగళ్ళు, అవీ సిద్ధంచేస్తున్నారే!?" అన్నాను. దాని కాయన మిగతా వాళ్ళ వైపు తిరిగి "చూడండయ్యా యీ కుర్రాయన్ని. నారయ్యబావ మాటంటే-నవ్వులాటనుకుంటున్నాడు" అంటూ నవ్వుతూ, వడ్రంగి యింటికి వెళ్ళాడు.

*　　*　　*

మర్నాడొక మిత్రుడితో కలిసి బందరు ప్రయాణమై కారుకోసం నుంచున్నాను. బందరునుంచి వచ్చే కారులో నారయ్యగారు దిగారు. చెట్టుకింద కూచున్న రైతుల్లో ఒకాయన లేచి, నారయ్యగారిదగ్గరకు వెళ్ళి; "ఏమేం బావా; బెజవాడలో యింజనీరుగారి దగ్గర కెళ్ళి మాట్లాడాలి. నీకోసమే కూచ్చున్నానే" అన్నాడు. ఆయన "దేనికి? ఓహో మీ పడమటిబోది సంగతికేగా…, సరే… అట్లాగే వెళదాం… జీతగా కెంత వరకూ మున్నాళ్లో చూచొస్తాను. ఇక్కడే వుండు" అని నాలుగడుగులు వేశాడు.

ఇంతలో దక్షిణపువీధినుంచి మరోకాయన వచ్చి "నారయబాబాయ్ - యివ్వాళ అఖ్రోజంట —మా బుడ్డోడు కబురంపిచ్చాడు నువ్వు బందరెళ్లి, ఆ ఆఫీసరుగారి కాస్త ఘట్టిగా చెప్పాస్తేనే గాని యీల్లేదు" అన్నాడు నారయ్యగారు - "అట్లాగట్రా - ఇప్పుడే బందర్నించొస్తున్నానే మరి" అన్నాడు. అ వచ్చినాయన దేలమొగంతో నుంచునేసరికి; మళ్ళీ - "ఫరవాలేదు లేరా - నేను సాయంకాలంలోగా వెళ్లి చెప్పొస్తాగా" అని ముందుకు నడిచాడు. అర్థించినాయన అయిదురూపాయలనోటు, తీసియిస్తూ "కారుఖర్చులకి…" అన్నాడు. నారయ్యగారు కస్సుమన్నాడు. "ఛా - ఈ భాగ్యానికి నాకు ఖర్చు లివ్వాలట్రా నువ్వూ? ఫో, అవతలికి… నేనెల్లొస్తాగా నీకెందుకూ?" అంటూ వెళ్ళిపోయాడు



పెషావ గరం

# ★ శిక్ష ★

మా కారొచ్చిందని సేమకోసం బండ దిగేసరికి ఆ కుర్రాడు కనిపించాడు "ఏమండీ, మా నాన్న సారయ్యగార్ని యిక్కడికి పంపించారేమో, మీకు తెలుసాండీ" అని అడిగాడు

"వెళ్లమని చెప్పాడుగాని - సారయ్యగారొస్తారని నాకు నమ్మకం లేదు" అన్నాను

ఆ కుర్రాడు దిగాలుపడిపోయాడు. "ఏం? ఎందుకనండీ?"

"అయన మనోళ్లతో అంటున్నంట్లే బెజవాడొస్తానని మాటిచ్చాడు అక్కడికెళ్ళి మళ్ళీ యిక్కడికి రాగలడా - మాటవరసకి మా నాన్నతో 'సరే' అన్నాడు గాని!" అని చెప్పాను

నామిత్రుడు "అంతేనా - వస్తానన్నాడు గనక ఎట్లాగో ఒకట్లా వస్తాడేమో తెలియదు" అన్నాడు

నేను "ఎట్లా వస్తాడురా అక్కడ వుండేది యింజనీరువ్యవహారం గదా - ఒక పట్టాన తెమలదు, తొందరగానే రావటముంటే వాళ్ళు మానరు..." అన్నాను

కుర్రాడు తలొంచుకుని బస్సుస్టాండులో కూర్చున్నాడు.

కేంద్ర ప్రాంతోకివెళ్లి మా పనులు చక్కబెట్టుకుని బస్సుస్టాండుకు వచ్చే సరికి సాయంత్రం 5 గంటలయింది. బస్సులో ఎక్కబోతూనే సారయ్యగార్ని చూచాం. నా కాశ్చర్యం వేసింది. "ఎక్కణ్ణుంచండీ?" అన్నాను - ప్రక్కనే కూర్చుంటూ. ఆయన "ఇక్కడే - ఈ కుర్రాడికి వుద్యోగం యిప్పించాల్సి వొచ్చాను... పనయింది. యింటికెళ్తున్నా... మీరూ మనూరే గా?" అన్నారు.

"అవునండీ - అయితే, బెజవాడ వెళ్ళలేదాండీ?" అన్నాను - అనుమానం తీరక.

సారయ్యగారు అదోమాదిరిగా నన్ను చూచి "వెళ్ళేవొచ్చా - యింజనీరుగారు కేసే ఇక్కడికి కేంపుకొచ్చేటట్టు వొప్పించుకుని, వెంటనే ఎవరిదో లారీ వొస్తాంటే - వాళ్లకి రెండురూపాయ లెక్కువిచ్చి సరాసరి యిక్కడికొచ్చేశాను" అన్నారు. క్షణం సేపు నాగుండె ఆగిపోయింది.

* * *

ఊళ్లో ఒక్క మనుపురుష్కూడా కనిపించడంలేదు. అంతా ఊడ్పులపనుల్లో వున్నారు. మిత్రుల పొలాలు చూద్దామని బయలుదేరాను. డొంకలో కెళ్ళేసరికి పదిహేనుగంటలయింది. ఒక ఫర్లాంగు వెళ్లే సరికి రంగయ్యగారి పొలం పూడ్వడం కనిపించింది. నేను గట్టెక్కే సరికి కూలీలంతా పడుచుల్లేచి నిలబడ్డారు. నన్ను చూచిగాడు


## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. కాటలాగు ఉచితము: వలసినవారు జి. వి. రెడ్డి & కో. (లిమిటెడ్)

"శాస్త్ర వైద్యశాల."

గోపాలపురం. తూర్పుగోదావరి.

కేశముల పెరుగుదలకు వృద్ధికి

**కాష్మీర్-కుసుం**

శ్రేష్ఠమైన నూనెలో నానబెట్టుడు

సుగంధ చర్మరక్షణ మలామ్

**సాంటలక్స్**

దురద, గజ్జలు, కాట్లు, పొక్కులకు

**ప్రేమళిలా**

ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు

**నంజన్‌గూడు-పండ్లపొడి**

ఫ్యాక్టరీ వారి

నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు.

ఏజంట్లు : యునైటెడ్ కంపెనీ,
54, ... వీధి, మద్రాసు—1
బ్రాంచి : గాంధీనగర్. విజయవాడ-2.

నుండీ—ఈ ఏడ్పెందుకు నాయనా. రంగయ్యగారు వళ్లు కొరుకుతూ తన కూలివాళ్ళింకా రాలేదని తిడుతూ అటూ యిటూ కాలుగాలిన కోతిలా గంతులేస్తున్నారు. అయిదు నిముషా లయ్యేసరికి నారయ్యగారు పై పొలాన్నుంచి అక్కడికొచ్చి "ఏంటిరా కూలాళ్ళని నుంచోబెట్టి, తిందనాలాడుతున్నావ్?" అని గద్దించాడు.

రంగయ్య "ఆళ్ళు ఝాము సేపయింది వెళ్లి—ఇంకా రాలేదు—ఏంజెయ్యనే బాబా?" అన్నాడు. నారయ్యగారు "తూరుపున తిరిగి దణ్ణంపెట్టు" అని నవ్వారు. రంగయ్యగారు "అందుకే యీ వ్యవసాయం నావల్ల కాదే అంటే—" అని విసుగ్గా తలగుడ్డ తీసి దులిపాడు. నారయ్యగారు నవ్వి "అఘోరిచ్చావుగానీ, నలుగురు కూలాళ్లె తక్కువబెట్టి నుంచే నారు పీకించుకుంటే యిట్లా ఎందుకవుతుందిరా? అవసరమైనప్పుడుగాక యింకెప్పుడురా నువ్వు కూలాళ్ళకిచ్చేది? పావలా తక్కువకి బేరమాడితే యిట్టాగేవుంటుంది పని.. అదుగో మా బండొస్తోందిగానీ, దానిమీద్ది నాలుగు పోగులు నారు దింపుకో... కావలసొస్తే, మా పాలేళ్ళచేత మీ మడిలోది తెప్పించుకుంటాను—నా చేనుకి" అన్నాడు. బండి ఆపి నారిప్పించి—"వ్యవసాయమంటే ఎంత మెళుకువగా చేసుకోవాల్రా" అంటూ వెళ్లిపోయారు నారయ్యగారు.

ఆ సాయంకాలందాకా ఆయన తన పొలానికి రానేలేదు "ఇదేనా యీయన మెళుకువ? ఇతర్లకి చెప్పడంవరకే గావాల్ను" అనుకున్నాను. వారి పాలేళ్ళని పిలిచి అడిగితే "ఆయనగో రప్పగించిన పనంతా చేశాం గదండీ—అయనగారు దగ్గిరలేకపోతే మాత్రమేం—రేపు పొద్దున్నే పొలంజూచి, మాపని బాగా, సరిపడినంతా లేకపోతే మమ్మల్ని బదకనిస్తారా" అన్నారు. "కూలీలని పంపుకుతినే రకం గావాల్ను" అనుకున్నాను పొద్దుగూకేవేళ యింటికి తిరిగొస్తుంటే నారయ్యగారు బస్సు దిగారు. చేతిలో అరటికాయలగెల వుంది "ఎక్కడికెళ్ళారండి?" అన్నాను.

"గుడివాడెళ్లి ఎరువులు కొనొచ్చానండీ—మళ్ళీ ప్రియమవుతయ్యని" అన్నారు. ఇంతలో కూలీలు కూడా రోడ్డెక్కారు నారయ్యగారు అరటిగెల మేస్త్రీని ఎత్తుకోమని "మన పనిలో కొచ్చినాళ్లందరికీ సమానంగా పంచియివ్వరో, గంగా" అని హెచ్చరించి వెళ్ళిపోయారు

గంగులు "గొర్రెపిల్లని బేరమాడుతన్నా దొరా" అన్నాడు. "నాలుగు రూపాయ లెక్కువయినా మంచిదిజూసి కొనరా. రే పొద్దున్నే వచ్చి దుబ్బులికెళ్లు. సంక్రాంతి నాటికి గిత్తదూడంత బలిసింపాలి సుమా" అని చెప్పి వెళ్లారు.

నేను గంగుల్ని "సంక్రాంతికి సందేనిగా, కత్తిపందేనికా?" అని అడిగాను గంగులు "దొరోరికోసం కాద్దొరా—సాలు పొడుగునా పనిజేసే పాలేళ్ళకి కూలోళ్ళకీ పంటలబగుమతిగా గొర్రెని తెత్తారు యీ దొరోరు—దల్లనితండి" అన్నాడు...

* * * *

నలుగురు రైతులమధ్య పోటీనీళ్లు ఎవరిచేలోకి ముందెళ్లాలి అనే విషయందగ్గర తగాలొచ్చి పదిరోజుల్లాకా పెద్దలదగ్గర పంచాయతీలో నలుగుతున్నారు. ఎంతకీ తేలడంలేదు. ఊడుపుల తరుణం దాటిపోతూంది. ఎవరికీ ఏంచెయ్యడానికీ తోచడంలేదు. ఎవరిచేలోకి కన్నం తీస్తే, వాళ్ళ తలమీద మిగతా ముగ్గురి కర్రలూవచ్చిపడే పరిస్థితి. ఆ, పదో నాటిసాయంకాలం చెట్టు కిందపదుగుర్లోనూ నిలబడి ఆ నలుగురూ బూతుల పంచాంగాలు చదువుతూండగా నారయ్యగారు కారు దిగాడు.

నాలుగుమాటలు వినగానే ఆయన నలుగుర్నీ నాలుగరకాలుగా కూకలేసి, "ఇటా సంతాలకి పోతుంటే మీ నలుగురిచేలూ ఎండి పోతుండా చూస్తున్నారా... ఇట్టపోతే యీ పాటికి మూనలుండూడా బదికేయి. (కడిపిన చేలో వూడ్చినవారు బతకడాన్ని "మూన బదకడం" అంటారు.) మీ తగాదా అంతా తరవాత చూసుకుందురుగాని, ముందు చేలు తడిపి, వూడవండిరా" అని చెప్పాడు.

అందులో ఒకడు "ఎవరిదిముందు తడపాలో నువ్వే చెప్పవే—నాది బోదిమొంగ నుందిగందా" అన్నాడు.

రెండోవాడు—"నాది పల్లంగందా—పక్కయ్యన్ని తడిస్తే పురకేసి, చమ్ముతూదా" అన్నాడు. మూడోవాడు "నా నారు తీతకొచ్చింది, ముదిరిపోతైపోదా" అన్నాడు. నాలుగోవాడు "వంతుల ప్రకారం, నాది దిగువచేనుగనక, ముందు తడవాలింకదే" నన్నాడు. నారయ్యగారు తుప్పుక్కున నవ్వి "ఇక మీకూ కొట్లపుక్కలకీ తేడా ఏమిట్రా? మీరు నోళ్ళు మూసుకుని యిళ్ళల్లో కూచోండి. నేను రేపిపాటికి నలుగురిచేలూ తడిపి నాట్లేయిస్తాను" అన్నాడు. మళ్ళీవాళ్లు మాట్లాడబోయేసరికి, కళ్ళెర్రజేసి "నామాటమీద నిలబడతారా, లేదా?? పొండిక—పొలంపని నేజూస్తాను"


20 రూపాయలకే ఒక మంచి రేడియో

5 వాల్వులు! 8 బాండ్లు! ఏ. సి. కరెంటు రేడియో! లేక డ్రైబ్యాటరీ రేడియో! అన్ని ఫారిన్, ఇండియన్ స్టేషన్లు అందుకొనేది! వుడెన్ కాబినెట్! స్పీకరు, పికప్ వాడవచ్చును. వివరములకు ఈరోజున వ్రాయండి.

ఆంధ్రదేశమునకు బుష్ అండ్ మెరిల్ రేడియోల డిస్ట్రిబ్యూటర్లు:

నారాయణ్ రేడియో స్టోర్సు

(గవర్నరుపేట కాఫీ హోటల్సు సెంటర్ మేడమీద)

గవర్నరుపేట :: బెజవాడ-2







రవి వెజిటబుల్ హేర్ ఆయిల్ శిరోజములను పెంపొందించి, దుమ్మిదవలువుగనుంచి, శిరోసౌందర్యమునకు తోడ్పడును

రవి గ్లిసరిన్ సోపు, అన్ని కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగను కాంతిగను ఉంచును.

సోల్ ఏజంట్లు ది న్యూస్టార్ & కో.,

తండియార్పేట, 10, వైద్యనాద మొదలి వీధి, మద్రాసు-21.





సిమ్లా రైల్వే స్టేషన్

## ★ కర్మిష్ఠి ★

అని హుంకరించారు వాళ్లు తుక్కు నలేసుక్కా వెళ్ళిపోయారు

ఆ రాత్రే ఆబోదికి నీరెక్కువ వదిలేటట్టు ఓవర్సీరును ప్రతిమాలి, తెల్లవారేసరికి నాలుగుచేలూ తడిపించి, నారువంపి, మూడవ సాయంకాలానికి ముగింపించి— ఆ తర్వాతే నారయ్యగారు ఆ జొన్నగట్టు మీద కునుకు తీశారని విన్నాను

* * *

ఆ రోజున మా పుత్రవాడి గోల మరీ ఎక్కువగా వుంది వాడి మారాం మాన్పడానికి రోడ్డుమీదికి తీసుకెళ్ళాను అక్కడున్న బడ్డీని చూచినప్పట్నుంచీ వాడు నా రెయిముకలు కొరికేశాడు ముందు బిళ్లలడిగితే కొనీవి కొనిచ్చాను అవి పరపరా నమిలేసి జీళ్లన్నాడు. అవి యిప్పించేదాకా అరుపొక్క కృతిమానలేదు అవి కొంగానే తినగలవన్నా ఇక భరించలేక నాలు గంటించాను వాడు గేరు గేరుమని ఏడుస్తూంటే క్రింద కి తోసేసి తూర్పున్నాను వాడు భూదేవిని కౌగిలించుకుని నెంరపెట్టుకుంటూంటే నాకు వళ్లు మండుకు పోతూంది

ఇంతలో ఆయన వొచ్చాడు చంకల్లో యిద్దరు పిల్లలూ, వెంట మరో డజను మందిని వాళ్లందర్నీ అనునయంగా అడిగి ఎవరేది, ఎంత కావాలంటే అంతా యిమ్మని బడ్డీ యజమానికి చెప్పాడు "ఎందుకోయ్ అట్లా యేడుస్తునావ్" అంటూ మా పుత్ర వాణ్ణి యెత్తుకుని, ముద్దులు పెడుతూ— "ఛా ఛా - పుత్రుడు సుక్కులుబట్టి యేడుస్తూంటే, వదిలిపెట్టి చూస్తున్నావేమయ్యా?" అని నన్ను మందలించాడు బడ్డీలో మా పుత్రాడికి కావలసిన వేమిటో చెప్పమని, యిప్పించి, 'ఇక యింటికెళ్లు, మళ్లీ ఏడిస్తే అడిగావంటే మీ నాన్న వూరుకోడు" అని పంపించేశాడు నే నంతకు ముందు ఎన్నిసార్లు చెప్పినా వెళ్ళనివాడు— నారయ్యగారి మాటవిని యింటికి వెళ్ళిపోయాడు

ఆయన పిల్లలందరూ అవీ యివీ తిని, తోచినవేవో కొనుక్కొయల కొటిని పిలిచారు ఆయన వాళ్ళకి తలో అణాపి యిప్పించి యిళ్ళకు పంపించాడు ఆయన ఓపికా, లాలనా చూస్తే నాకు సిగ్గేసింది

* * *

ఒకప్రక్క ధాన్యం మాసూలు; రెండో ప్రక్క చెరకు కొట్టి బెల్లంకు తోలడం; యింకోవైపు రాయి తీయింపడం, రోజూ పొరుగూళ్ళలో పనులు; ఆఫీసర్లతో మంతనాలు, కొత్తయిల్లు కట్టించడం; ఊళ్ళో తగాదాలు తీర్చడం - యిన్ని పనులూ ఆయనొక్కడే చూచుకునేవాడు ఇప్పుడిక్కడ, కాస్సేపటికి మరో వూళ్ళో, మధ్యాహ్నానికింకో బస్తీలో; సాయంకాలానికి సైకిలుమీద ప్రయాణంలో; రాత్రికి యింకో పొలంలో కనిపించేవాడు తన పనులేగాక, పెదల్లుడివి, చిన్నల్లుడివి; పొరుగువారివి, ఆశ్రయించినవాళ్ళవి, అన్నదమ్ముల వ్యవహారాలు - అన్నీ ఆయనే చూచేవాడు ఆయన చక్కబెడుతున్న పనుల్ని లెక్కవేస్తే వందకి మించుతయ్యని నా నమ్మకం వూళ్ళోవాళ్ళు ఆయన్ని అందుకనే గావల్ను "రోజుకి నూటొక్క పనులు చేస్తేగాని నారయ్యగారికి నిద్రపట్టదు" అనేవారు ఏమని చెప్పినా, ఏం చేస్తున్నా ఆయన కొంచెం అలసటగాని, విసుగుగాని తోపింపజేసేవారుగాదు అంతా మంచినీళ్ళ ప్రాయంగా, చిటికెలమీద, రెండో కంటికి తెలియకుండా చేసేసేవారు.

మనుమరాళ్ళ పురుళ్ళు, గుడ్డలూ, పద్దాలదగ్గరనుంచి— రైతుల ఆర్థిక ప్రణాళికలవరకూ అన్నీ ఆయనకి కొట్టినపిండి ప్రతీ పనినీ మానవత్వం తొణికిసలాడే, మంచి యంత్రంలా నిర్వర్తించేవాడు ఆస్తి 80 ఎకరాలవరకూ వుంది దొడ్డినిండా గొడ్లు, నిండైన ధాన్యపుకొట్లు, పెద్దపెద్ద లోగిళ్లు ఇన్నీవున్నా ఆయన "సుఖం అనేది ఎరగడు" అన్నారు కొందరు "ముప్ఫయ్యేళ్ళ కొడుకుండగా తనింకా రాత్రింబగళ్లు, నిద్రాహారాలు లేకుండా తిరగడం ఎందుకూ—చాదస్తమూ, ఆరాటముగాని" అన్నారు మరికొందరు నాకూ ఆ అనుమానాలు లేకపోలేదు

ఆ సాయంకాలం ఆరుగంటలవేళ

ఆయన్ని అడిగాను—"ఎందుకండీ మీరింత ప్రయాసపడడం?" అని. ఇంతవరకూ ఆయన్ని యిలా అడిగినవాళ్లు లేరనుకుంటాను. లేక ఆరోజున ఆయన మనసు కొంత మథనలో పడివున్నదో! మెల్లిగా—"ఏం శ్రమ లే! శ్రమనుకుంటే కుర్చీలోంచి లేవటంకూడా శ్రమే అనిపిస్తుంది. కాదూ అనుకుంటే ఏపనీ కాదు. ప్రతీ పనీ మనవల్ల అవుతుంది అనుకుని పూనికతో చేస్తే, కొండల్ని పిండిగొట్టవచ్చు. అదీగాక, నేను శ్రమపడకుండా కూర్చుంటే గడవదా అని అంటారుగాని— ఊరికే కూర్చుంటే ఎంతయినా కరిగిపోదూ? ఇంతమందీ యీరోజున యిట్లా హాయిగా బతకడానికి వీలుండేదా— నేనే తృప్తిపడి కూర్చుంటే?" అని అడిగారు.

నిజమే. ఆ తర్వాత నాకు తెలిసిన విశేషాలనిబట్టి ఆయన బంధుమిత్రుల్లో పదిపన్నెండు కుటుంబాలు యీరోజున కళకళలాడుతూ వున్నాయంటే ఆయనంత శ్రమపడడంవల్లనే అని తోచింది. తన 20 వ యేట పెళ్లిచేసుకుని 30 వయేట పెత్తనం చేతబట్టాడు. నలుగురన్నదమ్ములకూ కలసి 20 ఎకరాలు వుంది. ముగ్గురు అక్కచెల్లెళ్లు. ఆరోజుల్లో కూరగాయలూ, జొన్నపంటా తప్ప యిక్కడ మాగాణిలేదు. ధరలూ అతి హీనదశలో వున్నయ్.

అలాటిపరిస్థితినుంచి పదేళ్ళలో అక్కచెల్లెళ్ళ పెళ్ళిళ్ళు, కట్నాలూపోను, అన్నదమ్ములకి పదేసియెకరాల మంచిమాగాణీ, ఒకొక్క యిల్లూ, చావడీ, నాలుగుజతల గొడ్లూ చొప్పున పంచిపెట్టాడు. ఆ తర్వాతయినా, ఆ అందరి కార్యకలాపాలూ తన ఆధ్వర్యంకిందనే జరిపేవాడు. మరో పదేళ్ళకి తనకి 30 ఎకరాలు చేసుకోవడమేగాక — మేడ, రెండు చావిళ్ళూ కట్టించాడు. అన్నదమ్ముల్లో ఎవరికీ 20 ఎకరాలకు తక్కువ లేకుండ చేశాడు. తన ముగ్గురాడకూతుళ్ళకీ గొప్పగొప్ప సంబంధాలు చేశాడు - పాతికేసివేలు కట్నాలతో.

"నాకూరికే ఒక్కరోజుకూడా కూర్చోబుద్ధికాదుసుమండీ" అన్నాడు. కాని ఒక్కక్షణంకూడా కూర్చోడని నా కర్థమయింది. రాత్రి ఏ నాలుగ్గంటలసేపో నిద్రతప్ప ఇంక ఆయనకి నడుం వాల్చుకునే తీరికూడా వుండదు. చేతినిండా అంత పనుంటేనే గాని ఆయనకి కడుపునిండా తృప్తి, కంటినిండా నిద్రా వుండదు.

సాయంకాలం అలా మాట్లాడి, ఆయన చెప్పిందివిని ఇంటికెళ్లాను. భోజనాలతర్వాత 10 గంటలదాకా రామాలయందగ్గర పదుగురితోనూ ఏవో విశేషాలు చెబుతున్నారాయన. తెల్లవారుఝామున ఏదో వూరికి ప్రయాణంవుందని కూడా చెప్పి, పాలేళ్ళని హెచ్చరించారు. అక్కడినుంచి మేడ మీదకెళ్ళి పడుకున్నారు. అరగంటతర్వాత యిల్లంతా గొల్లుమన్నారు.

వూరంతా కదిలివచ్చింది. నాగయ్యగారు నిద్రలో లేచి ప్రక్కనే పడుకున్న అల్లుణ్ణి పిలిచారట. ఏ మాటా చెప్పకుండానే ప్రక్కకు వత్తిగిలి పడుకున్నారట. అంతే మళ్ళీ పిలిచినా పలకలేదు. "ఒక్క మాటన్నా చెప్పలేదు"—

"అరగంట కిందటకూడా పొలంపంటల సంగతి చెబుతున్నాడు"

—"గొడ్లకి మేతకూడా వేసివచ్చాడు"— ఈ విధంగా చెప్పుకుని అంతా యేడుస్తున్నారు. "ఏ భైయేళ్ళకి చావొచ్చిందా— తీసుకున్నా మంచంలో నాలుగేళ్ళుంటే ఘటమే నెయ్యిమింగినట్టుండేవాడు" అని విస్తుపోయారు— చుట్టుపక్కలవాళ్ళు.

ఆయనకి 50 ఏళ్ళంటే నే నొప్పుకోను. ఒక సమర్థుడు 200 ఏళ్లలో సాధించలేనన్ని పనులు, ఆయన సాధించారు.

"దేశానికేం చేశాడయ్యా నువ్వాయన్ని పొగుడుతున్నావ్?" అన్నాడు మిత్రుడొకడు నన్ను. "సమాజంలో పదికుటుంబాల ఆర్థికోన్నతికి పాటుపడ్డాడు. వూరందరికీ కావలసిన పనుల్లో తనసహాయం చేశాడు. రాజకీయవేత్తా, సంఘసేవకుడూ, వక్తా కాకపోవచ్చుగాని, వాళ్ళవలె పొగడ్తలూ, ప్రచారాలూ లేకుండా పనిచేసి ఫలితాలప్పగించిపోయిన కర్మిష్ఠి ఆయన" అని సమాధానం. నేటి రైతుకులాలలోనివారందరికీ—ఆయన జీవితం అత్యవసరంగా నేర్చుకోవలసిన గుణపాఠం. ★



సిమ్లాలో షికారు